## చంద్రబాబు సియంగా ఉండగా రాష్ట్రంలో ఒక్క మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయలేదు

- వైయస్ రాజశేఖర్ రెడ్డి 3 వైద్య ప్రభుత్వ వైద్య కళాశాలు ఏర్పాటు చేశారు.
- సియం జగన్ వచ్చాక 17 ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు
- వైద్యం అంటే చిరునామా దివంగత సియం వైయస్ రాజశేఖర్ రెడ్డి
- ఎన్టిఆర్ పై సియం జగన్ కు అభిమానం ఉన్నందుసే కృష్ణా జిల్లాకు ఎన్టిఆర్ పేరు

రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు,బిసి సంక్షేమ మంత్రి వేణుగోపాలకృష్ణ.

అమరావతి,21 సెప్టెంబరు:రాష్ట్రంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు హయాంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఒక్క మెడికల్ కళాశాలను కూడా ఏర్పాటు చేయలేదని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,బిసి సంక్షేమం, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు సిహెచ్.శ్రీనివాస వేణుగోపాల కృష్ణ అన్నారు.ఈమేరకు బుధవారం అమరావతి సచివాలయం రెండవ బ్లాకు మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి సియం అయ్యేనాటికి రాష్ట్రంలో 8 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉండగా మరో మూడు ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేశారని చెప్పారు.సియం జగన్ అధికారంలోకి వచ్చిన ఈమూడేళ్ళ కాలంలో మరో 17 ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు.అన్నీ కలిపి రాష్ట్రంలో 28 వైద్య కళాశాలలు ఏర్పాటు అయినట్టు అవుతుందని అన్నారు.కాని చంద్రబాబు 14 ఏళ్ళు సియంగా ఉండి కూడా రాష్ట్రంలో ఒక్క వైద్య కళాశాలను కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు.వైద్యం అంటే చిరునామా దివంగత సియం వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్యశ్రీ,108 అంబులెన్సులు,104 సంచార వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చారని మంత్రి వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు.వైద్య రంగానికి పేదల వైద్యానికి అంతటి సేవలు

అందుబాటులోకి తెచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరును వైద్య విశ్వవిద్యాలయానికి పెట్టడంలో తప్పేముందని ప్రశ్నించారు.

ఎన్టిరామారావు అంటే సియం జగన్ కు అభిమానం ఉన్నందునే కృష్ణా జిల్లాకు ఎన్టిఆర్ పేరు పెట్టారని మంత్రి వేణుగోపాల కృష్ణ స్పష్టం చేశారు.అంతేగాక తనుకు గాని మాప్రభుత్వానికి గాని ఎన్టీఆర్ అంటే ఏమాత్రం దురభిప్రాయం లేదని ప్రతిపక్షం వద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉంటే ఇస్తే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అసెంబ్లీ సాక్షిగా సియం చెప్పారని మంత్రి వేణు గోపాల కృష్ణ అన్నారు.చంద్రబాబు హయంలో ఆరోగ్యశ్రీలో ఉన్న 2వేలకు పైగా ప్రొసీజర్లను 1050కి తగ్గించారని చెప్పారు.కాని సియం జగన్ వచ్చాక వాటిని 2240కు పెంచారని దానిని రానున్న రోజుల్లో 3వేలకు పెంచేందుకు చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి వేణుగోపాల కృష్ణ చెప్పారు.

(ప్రచార విభాగం సమాచారశాఖ అమరావతి సచివాలయం వారిచే జారీ చేయడమైనది)